www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

హ్యాట్రిక్ కొడతారా!

వైసిపి పార్లమెంట్ అభ్యర్థులు హ్యాట్రిక్ సాధించడంపై అందరి దృష్టి నిలిచింది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి ప్రతిఘటన లేకుండా విజయం సాధించిన సంగతి తెలిసిందే. మూడో సారి కడప, రాజంపేట సిట్టింగ్ ఎంపీలు వై.ఎస్. అవినాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి కాంగ్రెస్ , టిడిపి, బిజెపి అభ్యర్థుల నుంచి సవాల్ ఎదురుకానుంది. కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్. అవినాష్‌రెడ్డికి ప్రత్యర్థులుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కుమార్తె వైఎస్. షర్మిల కాంగ్రెస్, చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి టిడిపి తరుపున నిలువనున్నారు. వైఎస్ కుటుంబం నుంచే ఇద్దరు అభ్యర్థులు తలపడుతున్న నేపథ్యం ఆసక్తికరంగా మారింది. మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య అజెండాగా సాగుతున్న ఎన్నికల నేపథ్యంలో సానుభూతి రాజకీయం రంజుగా మారింది.

మూడోసారి బరిలో అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి

కడప, రాజంపేట పార్లమెంట్ నుంచి పోటీ

వైసిపికి ప్రత్యర్థులుగా కాంగ్రెస్, టిడిపి, బిజెపి

ఆసక్తికరంగా ఉమ్మడి కడప జిల్లా రాజకీయం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పిసిసి అధ్యక్షులు షర్మిల ఎన్నికల ప్రచారంలో అవినాష్‌రెడ్డిపై నేరుగా ఆరోపణలు గుప్పిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న ఇలాంటి నాయకులను చట్టసభలకు పంపిస్తే సమాజం భవిష్యత్ ఎలా ఉంటాయో ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది. షర్మిలకు మద్దతుగా వివేకానందరెడ్డి కుమార్తె సునీత ప్రచారం సాగిస్తున్నారు. 2014 నుంచి రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్‌కు జవజీవాలు కలిగించే నాయకత్వం లభించడంతో ఊపిరి పోసుకుంటోంది. ఓటింగ్ శాతం పెరుగుదలకు అవకాశం ఉంటుందని చెప్పవచ్చు. ఓటింగ్ పెరుగుదల ఏ పార్టీ ఖాతా నుంచి ఏమేరకు చీలుతాయనే అంశంపై అవినాష్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. షర్మిల జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ టికెట్ల కేటాయింపు అంశంలో ఆర్థిక, అంగ, అనుచర, ఓటింగ్ ఫాలోయింగ్ కలిగిన అభ్యర్థులను నిలపడంలోభాగంగా ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కమలమ్మను కాదని, ఇటీవలే పార్టీలో చేరిన ఎన్‌డి.విజయజ్యోతికి టికెట్ కేటాయించడం గమనార్హం.

టిడిపి పార్లమెంట్ 2లో...



నేడు ఒంటిమిట్టలో

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

రేపు పసుపు దంచే కార్యక్రమం : శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. 17న ప్రారంభం కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కల్యాణంలో ఈ పసుపును వినియోగించనున్నారు.

ఎపిలో వై.ఎస్.షర్మిల పర్యటనను అడ్డుకుంటాం 2లో

అడుగంటిన భూగర్భ జలాలు 5లో

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అన్నమయ్య జిల్లా డిఆర్ఒ సత్యనారాయణ, అధికారులు

6లో

సామాజిక దార్శనికుడు

మహాత్మ జ్యోతిరావు పూలే

దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ 3లో

కడప నగరంలోని బిల్టప్ సమీపంలో ఉన్న ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు చేస్తున్న అంజాద్‌బాషా, అమీర్‌బాబు, పీఠాధిపతి

గురువారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని మసీదులు, దర్గాలు, ఈద్గాలు ముస్లిమ్ సోదరులతో నిండిపోయాయి. కడప నగరంలోని బిల్టప్ సమీపంలో ని ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుస్సేని, మేయర్ సురేష్‌బాబు, ఎంఎల్ఎ అంజద్‌బాషా, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి అమీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, పలువురు నాయకులు పాల్గొని ఆహ్మదీయ మజిద్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

హ్యాట్రిక్ కొడతారా!..

(మొదటిపేజీ తరువాయి) అభ్యర్థిగా చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి బరిలో ఉన్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ టికెట్ ఆశించారు. కూటమిలో సీట్ల సర్దుబాటులో భాగంగా మాజీ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి బిజెపి టికెట్ దక్కించుకున్నారు. చేసేదేమీ లేకపోవడంతో

చంద్రబాబు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. వైసిపి, టిడిపి, కాంగ్రెస్ చేపట్టిన బస్సుయాత్రల నేపథ్యంలో కడప పార్లమెంట్ బరిలో వైసిపి, కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొందనే వాతావరణం కనిపిస్తోంది. టిడిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో ఆశించిన పురోగతి కనిపించకపోవడం గమనార్హం.

రాజంపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి గట్టి పోటీ ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున బిజెపి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. మిథున్‌రెడ్డి సొంత అసెంబ్లీ నియోజకవర్గమైన పుంగనూరుతో సరితూగేలా పీలేరు ఉంది. సొంత నియోజకవర్గాల్లో ఆశించిన మెజార్టీ లభించే అవకాశం ఉంది.ఆర్థిక, అంగ, సామాజిక, అనుచర బలమూ ఉంది. రాజంపేట, రాయచోటి నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. రాజంపేటలో వైసిపి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అనుచరులు పెద్దఎత్తున టిడిపిలో చేరారు. రాయచోటిలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి వైసిపిలో చేరడం సమతూకం పాటించినట్లు అవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైసిపి అభ్యర్థి మిథున్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ప్రశ్నార్థకంగా మారింది. టిడిపి బిజెపితో కూటమి కట్టిన నేపథ్యంలో ముస్లిములు, క్రిస్టియన్లు వైసిపి వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ఏదేమైనా కడప, రాజంపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థుల హ్యాట్రిక్ ఆశలు నెరవేరుతాయా, లేదో వేచి చూడాల్సిన అవసరం ఉందనడంలో సందేహం లేదు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

పెద్దదర్గాలో అవినాష్‌రెడ్డి ప్రార్థనలు

ప్రజాశక్తి - కడప అర్బన్

రంజాన్ పండుగ సందర్భంగా ఎంపి అవినాష్‌రెడ్డి పెద్దదర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపికి దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. ఆయన పూజలు చేసి ముస్లిమ్ మత పెద్దల ఆశీస్సులు అందుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండోసారి అవకాశం కల్పించండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

తనకు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించే అవకాశం ఇవ్వాలని వైసిపి అభ్యర్థి సుధీర్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం స్థానిక 6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించారన్నారు. సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని పేర్కొన్నారు. కుటుంబంలో మంచి జరిగింటే తనకు ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వాలని, అలాగే ఎంపీగా అవినాష్ రెడ్డికి కూడా మద్దతు తెలపాలని కోరారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు తిరిగి పునః ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో క్యాంబెల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టీన్ రాజు, మార్బుల్ శీను, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎపిలో షర్మిల పర్యటనను అడ్డుకుంటాం

వైఎస్ అభిమాని కొండా రాఘవరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల ఎపి పర్యటనను అడ్డుకుంటామని తెలంగాణ రాష్ట్రానికి చెందిన వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అభిమాని కొండ రాఘవరెడ్డి అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వైఎస్ కుటుంబానికి ఎంతో మంది అభిమానులు ఉన్నారని చెప్పారు. ఆ కుటుంబాన్ని విడదీయడానికి ప్రతిపక్ష పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలిపారు. షర్మిల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపు పోటీలో నిలవడం దారుణమని పేర్కొన్నారు. తెలంగాణా బిడ్డను, బతుకమ్మ బిడ్డను అన్న షర్మిల అక్కడ పార్టీని మూసివేసిందని విమర్శించారు. వేల కుటుంబాలకు అన్యాయం చేసిందని తెలిపారు. ఇప్పుడు ఎపిని మోసం చేయడానికి వచ్చిందని హెచ్చరించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కొండా రాఘవరెడ్డి

వివేకానందరెడ్డి ఎవరి ప్రభుత్వంలో చనిపోయాడో తెలియదా అని ప్రశ్నించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వద్దకు వెయ్యికోట్ల రూపాయల పనికోసం షర్మిల, అనిల్‌కుమార్ ఫైల్ తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. అంగీకరించకపోవడంతో అక్కసు పెంచుకున్నారని తెలిపారు. వైఎస్ఆర్ పేరు చెప్పి తిరిగితే తస్మత్ జాగ్రత్త అన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి హంతకుడు అంటున్నారని, 55 రోజులు జైల్లో ఉండి వచ్చిన చంద్రబాబు హంతకుడు కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు స్క్రిప్ట్‌ను ఆమె చదువుతున్నారని విమర్శించారు. షర్మిలకు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు తెలంగాణ నుంచి వేలాదిగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మళ్లీ ఎక్కడ వైసిపి అధికారంలోకి వస్తుందోనని భయపడి ప్రతిపక్షాలు అన్నా, చెల్లెళ్లను విడగొట్టారన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న కేంద్రబలగాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప రూరల్ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం పెండ్లిమర్రి పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన నల్లయ్య గారి పల్లి, గొంది పల్లి, బాలయ్య గారి పల్లి, చీమలపెంట, జి.సి పల్లిలలో 'సశస్త్ర సీమాబల్' కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

పిడుగుపల్లిలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని గ్రామ పంచాయతీలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు చేరవేసేందుకు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి డాక్టర్ సుధా గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అనేకమంది వృద్ధులు వారి సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. వైసిపి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అంకన్న గురువు రెడ్డి, ఎంపిపి నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్, మండల జెసిఎస్ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, మండల బిసి సురేష్ యాదవ్, సర్పంచులు, ఎంపిటిసిలు, బూత్ స్థాయి కన్వీనర్లు పాల్గొన్నారు

నేడు ఇంటర్ పరీక్ష ఫలితాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఈ నెల 12న విడుదల చేయనుంది. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకే సారి విడుదల చేయాలని నిర్ణయించింది. ఒకేషనల్ ఫలితాలను కూడా విడుదల చేస్తున్న బోర్డు ప్రకటించింది. అధికారులు ఉదయం 11 గంటలకు ఫలితాలను విడుదల చేస్తారు. విద్యార్థులు వెబ్‌సైట్, ఆన్‌లైన్‌లో ఫలితాలను చూసుకోవచ్చు.

మాట్లాడుతున్న సయ్యద్ గౌస్‌పీర్

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం
- పీస్ స్కూల్ అధినేత సయ్యద్ గౌస్‌పీర్

ప్రజాశక్తి - కడప అర్బన్

కాంగ్రెస్ పార్టీ తరపున కడప అసెంబ్లీకి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పీస్ గ్రూప్ విద్యాసంస్థల అధినేత, అంతర్జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్ గౌస్‌పీర్ అన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని పేర్కొన్నారు. ఇక్కడ గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 17 సంవత్సరాలుగా రాయలసీమ స్థాయిలో విద్యా, సామాజిక సేవకుడిగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఫలితంగా అంతర్జాతీయ అవార్డు వచ్చిందని చెప్పారు. ఇది జిల్లాకే గర్వకారణమని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మందికి సహాయ సహకారాలు అందించామన్నారు. కడపతో పాటు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు : పట్టణంలోని పాత హరిజనవాడ, 1వ వార్డులో నివాసం ఉంటున్న ప్రొద్దుటూరు వెంకటసుబ్బయ్య, ప్రొద్దుటూరు లక్ష్మీ కుమార్తె వివాహానికి పోచం రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర రెడ్డి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల కో-ఆప్షన్ సభ్యులు వారిస్, 5వ వార్డు సభ్యులు ఇబ్రహీం మైనార్టీ నాయకులు షఫీ ఉల్లా, షేక్ ఖదీర్ , హస్రత్, డాక్టర్ మధు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Union Bank of India (A Government of India Undertaking)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మడకరవారి పల్లి బ్రాంచి, 4-1, ఆంజనేయ నగర్, మడకరవారి పల్లి, బద్వేల్-516227, ఫోన్: 7337409384.

తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం కొరకు ప్రకటన

ఇందు దిగువ పేర్కొనబడిన వ్యక్తులకు ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది ఏమనగా, రుణ ఖాతాలో వసతులతో చెల్లించుటలో విఫలంచెందియున్నందున, వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా వారికి నోటీసులు పంపుట జరిగింది, కాని అవి బట్వాడా కాకుండా బ్యాంకుకు వెనుదిరిగినవి. కావున వారిని సదుపాయాలకు మరియు ఇతర చార్జీలుకు చెల్లింపులుచేయవలసిందిగా మరియు 24.04..2024న లేదా ముందుగా తాకట్టుపెట్టిన సెక్యూరిటీస్‌ను విడిపించుకోగలరు, విఫలం చెందిన ఏదైతే, తదుపరి నోటీసు ఇవ్వకుండానే, బ్యాంకువారి నిర్ణయం ప్రకారం, సదరు సెక్యూరిటీస్‌లను 25.04.2024న లేదా ఏదేని ఇతర అనుకూలమైన తేదీన సా॥4.00గం.లకు బ్యాంకు ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చులపై బహిరంగ వేలంలో బ్యాంకుచేత విక్రయించబడుతాయి.

క్ర.సం.	రుణం తేది	రుణం నంబరు	రుణగ్రహీత పేరు& చిరునామా
1	16/08/2021	09241654000633	శ్రీ సిరిపి రెడ్డి వెంకట రమణ రెడ్డి, తండ్రి సిరిపి రెడ్డి వెంకట రెడ్డి, డోర్ నం.3/119, బద్వేల్-516227. ఫోన్: 9177758679.

తేది: 10.04.2024 సం/- బ్రాంచి మేనేజరు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : రాజంపేట

O.S.NO. 199/2023

1. చుండు వెంకటసుబ్బమ్మ భర్త సుబ్రహ్మణ్యం
2. చుండు సుబ్బలక్ష్మమ్మ భర్త శేషయ్య, చుండువారిపల్లి, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా
3. చుండు యానాదమ్మ ఏ దగ్గుపాటి యానాదమ్మ భర్త దగ్గుబాటి వెంకటేశు, కూచివారిపల్లి విలేజ్, రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా.

...వాదులు

వర్సెస్

5. చుండు వెంకటేశు తండ్రి శేషయ్య, చుండువారిపల్లి గ్రామం, రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా.

... ప్రతివాది నెం.5

పైన తెలిపిన వాదులు, ప్రతివాదైన నీపై భాగ పరిష్కారము మరియు పెర్మనెంట్ ఇంజక్షన్ కోరుతూ పై కోర్టులో పై దావా దాఖలు చేసి ఉన్నారు మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల 16.04.2024తేదీన ఉదయం 10:30 కు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను లేనంతట మీ పరోక్షంగా తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్ //

టి రఘునాథరెడ్డి
అడ్వకేట్,
రాజంపేట

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: PILER

I.A.No. 117 of 2023
O.S.No. 138 of 2011

Guddila Peddammi@ Padavathamma(died) and others. **...Petitioners/Plaintiffs**

Vs

Khambham Amarnatha Reddy and others. **...Respondents/ Defendants**

NOTICE TO RESPONDENT NO.5

To,
R5] Smt. Tamatam Krishnamma, W/o T.Raghu nadha Reddy, aged about 67 years, Hindu, house-wife, residing at Pothireddigaripalli Village, H/o Garnamitta Post, K.V.Palli Mandal, Annamaiayya District.

Whereas the above-named Petitioners/Plaintiffs have filed the above petition against you and others for impleading as legal heirs of deceased 2nd Defendant B.Gangi Reddy and the same is stands posted for your Appearance on 19.04.2024. Please take notices and appear before the above said Hon'ble court on 19.04.2024 at 10-30 A.M., either in person or through an Advocate and file your objections, failing which matter will be heard and decided on merits in your absence.

//By Order of the Court//

M.R.VENKATA RAMANA REDDY, B.Sc.,L.L.B.,
Counsel for Petitioners/Plaintiffs

ఘనంగా రంజాన్ వేడుకలు

రాయచోటి : సామూహిక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ముస్లిం సోదరులు

ప్రజాశక్తి కడప అర్బన్

దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే 'ఈద్-ఉల్-ఫితర్' (రంజాన్ పర్వదినం) వేడుక ప్రత్యేకతని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా సందేశమిచ్చారు. నగరంలోని బిల్టప్ సర్కిల్ లోని అమీనియా ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్ర్రమం లో మత గురువులు (మౌల్వి) ముష్టి న్యామతుల్లా సాహెబ్, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, నాయకులు అర్షద్ బాషా, ఆసిఫ్ బాష, అల్లాబకాష్, గులాం తారిఖ, మైనారిటీ నాయకులు సుభాన్ బాషా, షేక్. జమీల్, వేర్హౌస్ కార్పొరేషన్ చైర్మన్, కరిముల్లా, మాస్టర్ అహ్మద్, కలాం, స్థానిక కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, మహమ్మద్ రఫీ, చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, షంషీర్, కమల్ బాష, మైనారిటీ, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. **చెన్నూరు :** మండల కేంద్రమైన చెన్నూరులో గురువారం ముస్లిం సోదరులు సంప్రదాయ పద్ధతిలో రంజాన్ పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఉదయం ఏడు గంటలకే చెన్నూరు మెయిన్ రోడ్ లో ఉన్న కిల్లా మసీదు వద్దకు ముస్లిం సోదరులు పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థన కోసం మసీదు వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సల్వా పందిర్లు కింద ప్రార్థనలు చేశారు. మత గురువులు ముస్లిం సోదరులకు చక్కటి సందేశాన్ని పంపుతూ వారి చేత ప్రార్థన చేయించారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. పలువురు హిందూ సోదరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. **కలకడ :** మండలంలోని కలకడ, కోన, పాపిరెడ్డిగారిపల్లి, ఎర్రకోటపల్లి, బంగారు వాండ్లపల్లి ,నడిమిచర్ల,నడమిచర్ల కొత్తపల్లి తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ పండుగను భక్తితో శ్రద్ధలతో నిర్వహించుకున్నట్లు తెలిపారు.ముస్లిం సోదరులు తమ ఆరాధ్య దైవమైన అల్లాను వారి పవిత్ర స్థలమైన ఈద్గాల వద్దకు వెళ్లి తమ గురువులు చెప్పే ఉపన్యాసాలు విని, భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.అనంతరం ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించుకుని, నిరుపేదలకు దానధర్మాలు చేశారు.ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఎస్ఐ రామకృష్ణారెడ్డి తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. **బి.కొత్తకోట:** పట్టణంలోని పిటియం రోడ్డులోని ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరి కొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ ర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటు కోవడం స్ఫూర్తిదాయకమన్నారు.30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. సిఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ఫయాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అయుబ్‌బాషా, డాక్టర్ అరిఫ్,అహ్మద్ భాష, హైదర్, సాదిక్, సద్దాం, ఖాదర్ బాషా, మున్నిద్, ముబీద్,మియా,జాఫర్ బై, స్వాతి జిరాక్స్ సెంటర్ చాంద్ బాషా, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, సిపిఐ సలీం, సిపిఐ బషీర్, పాల్గొన్నారు. **రాయచోటి :** జిల్లాలో ముస్లిములు భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు.30 రోజులు పాటు ముస్లింలు పవిత్రంగా ఉపవాసం ఉండి బుధవారంతో ఉపవాసాలు ముగిశాయి. రంజాన్ సంధర్బంగా ముస్లిం సోదరులు చిన్న పిల్లలు నుంచి పెద్ద వారి వరకు ప్రత్యేక ప్రార్థన చేసి ప్రతి ఒక్కరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పట్టణంలోని ఈద్గాలో ప్రార్థనలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి షేక్ అల్లాబకాస్‌తో పాటు పలువురు నాయకులు ప్రత్యేక ప్రార్థన చేసి,మత పెద్దలతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని వారు ఆకాంక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నమాజ్ ప్రార్థనలలో వేలాది మంది పాల్గొనడం హర్షనీయమన్నారు.ఈద్గాలో ప్రార్థనల సౌక ర్యార్థం ఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్థనల్లో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, సీనియర్ నాయకులు బషీర్ ఖాన్, జమాల్‌ఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ మ్మద్ ఖాన్,మాజీ జెడ్‌పి కో-ఆప్షన్ సభ్యుడు అలీ నవాజ్, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** నిమ్మనపల్లిలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, హజరత్ మాట్లాడుతూ ముస్లీంలు పవిత్ర రంజాన్ నెలవంక దర్శనం తరువాత రోజు నుంచి కఠోర ఉపవాస దీక్షలను మొదలు పెట్టి, నెల రోజుల పాటు వాటిని విధిగా ఆచరిస్తూ రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారన్నారు. చేసుకునే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ ఈద్ -ఉల్-ఫితర్ ఒకటని, రంజాన్ పండుగ ప్రార్థనల అనంతరం వారి శక్తి కొలదీ పేదలకు నగదు, వస్త్ర దానాలు చేసుకుంటార న్నారు. ప్రార్థనల అనంతరం ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలు పుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఎస్ఐ లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. **రైల్వేకో డూరు:** సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ సమానత్వానికి ప్రతీకగా రంజాన్ పండుగ అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులతో ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. **వీరబల్లి :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.స్థానిక బెంగళూరు రోడ్డు లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ పండుగను భక్తితో శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థులు కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా, వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మ ద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **పీలేరు:** పీలేరులో ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్‌ను వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని అన్ని మసీదుల నుంచి ముస్లిం సోదరులు స్థానిక జెండామాను దగ్గరకు చేరుకుని, అక్కడి నుంచి సామూహికంగా అల్లాను స్తుతిస్తూ మదనపల్లి మార్గంలోని ఈద్గా మైదానం చేరుకుని, పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సామూహిక ప్రార్థనలు చేయించిన మత గురువు మాట్లాడుతూ ప్రజలను ఈతి బాధలు, వేసవి ఎండల నుంచి కాపాడాలని, ముస్లిం యువత చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యక్రమాలకు లోను కాకుండా చూడాలని, ప్రజలు, పశు, పక్షాదులు అంతు తెలియని వింత వ్యాధుల బారిని పడకుండా కాపాడాలని, జనం పరమత సహనంతో సాటి వ్యక్తుల పట్ల ప్రేమ, ఆప్యాయతలు కలిగి ఉండేలా చూడాలని ప్రార్థించి వేడుకున్నారు.కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ అభివృద్ధి మండలి సభ్యులు డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, జిల్లాపరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎన్ఎండి షఫి, డిసిసిబి డైరెక్టర్ స్టాంపుల మస్తాన్ సాహెబ్ పాల్గొన్నారు. సిఐ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ నరశింహుడు, నిబ్బంది ఈద్గా, పట్టణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీ సంఘటనలకు అవకాశం లేకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. **కలికిరి:** పట్టణంలోని అన్ని మసీదులలో ముస్లీం సోదరులు కలికిరి క్రాస్ రోడ్ లోని ఈద్గా మసీదుకు చేరుకుని, అక్కడి నుంచి సామూహికంగా అల్లాను స్తుతిస్తూ సన్యాసివారిపల్లి మార్గంలోని ఈద్గా మైదానం చేరుకుని, పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **గాలివీడు:** గత 30 రోజులుగా ఉపవాసాలతో నింపుకొని గురువారం రంజాన్ పర్వదిన సందర్భంగా మండలంలోని 17 గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పిల్లలు పెద్దలు అందరూ ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపకున్నారు. **వేంపల్లె :** ప్రతి ముస్లిం సన్మార్గం వైపు నడిస్తేనే సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తారని మత గురువులు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం వేంపల్లెలోని ఉర్దూ ఘర్ షాదీఖానా సమీపంలో ఉన్న ఈద్గాలో భక్తి శ్రద్ధలతో ముస్లింలంతా కలిసి (ఈదుల్ ఫితర్) సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న మార్కస్ మసీదు నుండి ర్యాలీగా ఈద్గాకు చేరుకున్నారు. మదీనాపురం, బిస్మిల్లా మసీదులో కూడా ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువులు ఖురాన్ సూక్తులను చదివి వినిపించారు. ముస్లింలంతా చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది. **పులివెందుల టౌన్ :** పట్టణంలో ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గాలో భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని మసీదులలో కూడా ప్రార్థనలు చేశారు. మత గురువులు ఖురాన్ సూక్తులను చదివి వినిపించారు. **ముద్దనూరు :** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ఉపవాస దీక్ష విరమించి రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని ఈద్గాలు, తాడిపత్రి రహదారిలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత భోధకులు రంజాన్ ప్రాముఖ్యతను భోదించారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **ఖాజీపేట :** ముస్లింలు రంజాన్ పండుగ పర్వదినాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక టీచర్స్ కాలనీలోని ఈద్గా, అగ్రహారంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు అల్లాహ్ సందేశాన్ని చదివి వినిపించారు. ప్రతి ఒక్కరూ ప్రవక్త మార్గాన్ని అనుసరించాలని వారు కోరారు. **చాపాడు :** మండల పరిధిలోని ముస్లింలు అన్ని గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు రంజాన్ పవిత్రత గురించి వివరించారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని వివరించారు. చాపాడు, అల్లాడుపల్లె, మడూరు, ఖాదర్‌పల్లి, తిమ్మాయిపల్లె, గుంతచియ్యపాడు, వెదురూరు గ్రామాల ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. **మైదుకూరు :** రంజాన్ పండుగ వేడుకల సంద ర్భంగా మైదుకూరులోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మైదుకూరు డిఎస్‌పి వెంకటేశులు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సందేశం వినిపించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఇస్లాం మత ముఖ్య ఉద్దేశమని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న షాహి ఈద్గా ఆవరణలో జమ్మలమడుగు పట్టణం, మండల పరిధిలోని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పీఠాధిపతి కుటుంబికులు, గురువులు, ముస్లిం మైనారిటీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లాజానీ, కో-ఆప్షన్ సభ్యులు ఫయాజ్‌బాషా పాల్గొన్నారు. నమాజు అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. **సింహాద్రిపురం :** మండలంలో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సింహాద్రిపురం మసీదులో నిర్వహించిన ప్రార్థనలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్ర మంలో ఇమామ్ ముల్లావలి, ఖాదర్ వలీ, బషీర్, జాఫర్ పాల్గొన్నారు. గురజాల, బిదనంచర్ల, బలపనూరు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **ప్రొద్దుటూరు :** పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. ముస్లింలు ఉదయాన్నే ఈద్గాకు వెళ్లారు. కొర్రపాడు రోడ్డు, యర్రగుంట్ల బైపాస్, కొత్తపల్లి పంచాయతీ పరిధిలో మూడు చోట్లలో ఉన్న ఈద్గాలలో ఎవరికి అనుకూలమైన ప్రదేశాల్లో వారు నమాజ్ చేశారు. ఆయా ఈద్గాలలో మత పెద్దలు మాట్లాడారు. రంజాన్ మాసం విశిష్టతను వివరించారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మంచినీరు అందించారు.

బి.కొత్తకోట : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిములు

పీలేరులో సామూహిక ప్రార్థనల్లో..

మదనపల్లి: ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

మరమ్మతులకు నోచని చేతి పంపులు

- పట్టని అధికారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీ రామాలయం దగ్గర ఉన్న చేతి పంపు మరమ్మతులకు నోచడం లేదని పలువురు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహ దారికి ఆనుకుని ఉండటంతో పలువురు చేతి పంపు దగ్గరికి వచ్చి నీళ్లు రాకపోవడంతో వెనుదిరిగి పోతు న్నారు. గతంలో ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేసి ఉన్న చేతిపంపులను మర మ్మతులకు గురైన వాటిని బాగుచేసే వారే లేరని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వేసవికాలం కావడంతో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. మూగజీవాలకు సైతం తాగునీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అనేక పంచాయతీల్లో కూడా ఇదే సమస్య ఉన్నం దున తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు.మండుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే మర మ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులకు గురైన చేతిపంపు

విస్తృతంగా టిడిపి ఇంటింటి ప్రచారం

కరపత్రాలను పంచుతున్న మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని అరవీడు గ్రామంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో రాయచోటి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిం చాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో పొందు పరచిన హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. మహి ళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం, 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.1500, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తారని చెప్పారు. చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి పథకం వర్తిస్తుందన్నారు. యువతకు యువ గళం నిధి కింద నిరుద్యోగభృతి రూ.3వేలు ఇస్తారని, వృద్ధాప్య పింఛన్లను రూ.4వేలు ఇస్తారని అన్నారు. రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిస్తే కూటమి అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసిలకు విముక్తి కలిగిసారని చెప్పారు. ఎవరితోనూ వ్యక్తిగత తనకు ఎటువంటి విభేదాలు లేవని అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా ఉంటారని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. టిడిపికి ఒకసారి అవకాశం అందిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తారని చెప్పారు. మండలాభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. టిడిపితోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. టిడి పికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానుల, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యువత భవిష్యత్తే మా లక్ష్యం

-బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-పుల్లంపేట

యువత భవిష్యత్తే తమ లక్ష్యమని ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి తాళ్లపాక సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గం లోని ఐదు మండలాల పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ప్రతి గడప తిరిగి తమ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో తనను గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు. యువత బంగారు భవిష్యత్తు కొరకు అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కొరకు ఉపాధి కోసం ప్రతి ఒక్కరూ బిఎస్‌పికి మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం నవరత్నాల పేరుతో ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేతితో వంద రూపాయలు లాగే సుకుంటుందని వివరించారు. నిత్యవసర వస్తువుల ధరల నుంచి విద్యుత్ చార్జీలు పెంచారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తమకు మద్దతు ఇచ్చి ఆదరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సుబ్రహ్మణ్యం

టిడిపితోనే బిసిలకు న్యాయం : 'మండిపల్లి'

జయహో బిసి కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ప్రజాశక్తి-చిన్నమండెం

టిడిపిలోనే బిసిలకు న్యాయం జరుగుతుందని రాయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పడమటికోన, కేశపురం గ్రామాలలో గ్రామ నాయకులు, గ్రామస్తులు ఏర్పాటుచేసిన జయహో బిసిల ఆత్మీయ సమావేశంలో తన సోదరుడు మండిపల్లి రాహుల్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిలకు వందశాతం టిడిపితోనే ఉంటారని, బిసిల ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ తగ్గనివ్వమని అన్నారు. బిసిల సంక్షేమానికి కృషి చేసేది చంద్రబాబు మాత్రమేనని అన్నారు. బిసిలే టిడిపికి వెన్నెముక అని , వచ్చే ఎన్నికల్లో పార్టీకి అండగా నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికలోల టిడిపికి మద్దతు ఇచ్చి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఆయన కోఆరు. కార్యక్రమంలో అర్పన విద్యా సంస్థల ఛైర్మన్ మదన్మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర, సుధా, మహబూబ్, గ్రామాల బిసి నాయకులు టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో టిడిపి చేరుతున్న వైసిపి శ్రేణులు

వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని సానిపాయ పంచాయతీ వైసిపి చెందిన సర్పంచ్ నేతి ఆంజనేయులు, ఎంపిటిసి నేతి రెడ్డమ్మ ఆధ్వర్యంలో వైసిపి వర్గీయులు గురువారం సానిపాయిలో రాజంపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థి సుగువాసి బాలసు బ్రమణ్యం, సమ క్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో జనసేన రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు వెల్లూరి శ్రీని వాసులు, జనసేన మండల నాయకులు రమా శ్రీనివాసులు, ఎన్‌డిఎ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు

వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి ఊరేగింపు

ప్రజాశక్తి-కలకడ

శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని కోనలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. బోనాలు పట్టి, అమ్మవారి ఆలయంలో నారసాలాలు, పూజలు నిర్వహించి, అనంతరం అదే రోజు రాత్రి పెళ్లి కాని యువకుల చేత బియ్యపు పిండితో జ్యోతులు తయారు చేయించి కోన పుర వీధుల్లో జ్యోతులను మేళతాళాలు, బల్లారి డబ్బులు, కోలా టాలు, గిరిగి నృత్యాల మధ్య అంగర వైభవంగా ఊరేగింపు నిర్వహించడం తెలిపారు. అనంతరం గురువారం వేకు వజామున కోనలో ఉన్న శివాలయం ఎదుట జ్యోతులను ఎత్తు కున్న భక్తులు, ఇతర భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఊరేగింపులో ఎలాంటి ఆవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామ కృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్ ఎదుట, బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి బస్సు స్టాప్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం ఉన్న ఎండల కారణంగా ప్రయాణికులు, బాటసారులు దాహా ర్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయో గపడతాయని అన్నారు. చలివేంద్రాలను స్థానిక ఇఓపిఆర్‌డి లతీఫ్‌ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చలివేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కుండలలో నీరు అయిపోయిన వెంటనే నీటిని నింపుకోవాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. చలివేంద్రాల్లోని నీటిని తాగేందుకు మాత్రమే ఉపయోగించు కోవాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో కలకడ ,బాలయ్య గారిపల్లి సచివాలయ కార్యదర్శులు సద్దాంహుస్సేన్, దేవేంద్ర, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇఓపిఆర్‌డి

పార్కులో సందడి చేస్తున్న పర్యాటకులు

పర్యాటకులతో సందడిగా వెలిగల్లు పార్కు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని వెలిగల్లు రిజ ర్వాయ ర్ ఉన్న పార్కులో గురువారం పర్యటకుల సంద డితో నిండుకుంది. రంజాన్ పండుగ సందర్భం గా కుటుంబ సమేతంగా అందరూ కలిసి విహారయాత్రకు వెలుగల్లు వచ్చి అక్కడ సంతో షంగా గడిపారు. సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమ య్య జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులతో పార్కు సందడిగా మారింది.

టిడిపి నాయకులతోమాట్లాడుతున్న వేమన సతీష్

టిడిపి నాయకులతో వేమన సతీష్ భేటీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని బొమ్మవరం కమ్మపల్లి గ్రామంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ తానా అధ్యక్షులు వేమన సతీష్, రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపా నందరెడ్డి, రాయచోటి టిడిపి నియో జకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబుతో ప్రత్యే కంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి,జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ సమ న్వయంతో పనిచేసి చంద్రబాబు నాయుడుని సిఎంగా చేయాలని సూచించారు. రాజంపేట, కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులకి పలు సూచనలు సలహాలు ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ప్రత్యేక విధి విధానాలు చర్చించినట్లు తెలిపారు. కార్య క్రమంలో బికమ్మపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, కోడూరు జనార్ధన్‌నాయుడు, చెప్పిడి రమేష్‌బాబు, మహేష్‌బాబు, సింగల్ విండో సభ్యులు వేమన సుబ్రహ్మణ్యం నాయుడు, వేమన రాజానాయుడు, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, టిడిపి యువత రాష్ట్ర నాయకులు చిగురుపాటి ధనుంజయనాయుడు, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, గన్నె సుబ్బనరసయ్య పాల్గొన్నారు.

'నల్లారి'ని కలిసిన ముస్లిం నాయకులు

కలకడ : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని గురువారం మండ లంలోని ముస్లిం నాయకులు కలిశారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని నల్లారిని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.కార్యక్రమంలో మండలం లోని మైనార్టీ నాయకులు వై.జిలాని భాషా, సుల్తానీబాషా, ఇనా యతు ల్లాఖాన్, జిరాక్స్ అలీ, ఇర్ఫాన్ మహమ్మద్, నౌషద్ భాషా, జాఫర్ హుస్సే న్, మహమ్మద్ రఫీ, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌రెడ్డికి స్వీట్లు అందిస్తున్న మైనార్టీ నాయకులు

అడుగంటిన భూగర్భ జలాలు

పూడిపోయిన సగిలేరు కాలువ

- చుక్కనీరు లేని చెరువులు
- ఎడారిగా మారిన సగిలేరు
- ఎండిన బోర్లు.. వెక్కిరిస్తున్న కాలువలు
- సాగుకు దిక్కేది?
- తాగునీటికీ కటకట
- రైతుల ఘోష వినేదెవ్వరు?
- పట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-బి.కోడూరు

మండలంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దీంతో సాగుతోపాటు తాగునీటికీ ఇబ్బందులు తలెత్తాయి. చెరువులన్నీ ఎండిపోయి వెక్కిరిస్తున్నాయి. వర్షాలు కనుమరగవడంతో మండలంలో నీటి సమస్య ప్రధానంగా మారింది. రైతులందరూ సాగు మాటే మరిచిపోయారు. బోర్లు ఎండిపోవడంతో తమ పొలాలను బీళ్లుగా వదిలేశారు.2019-24 ఐదేళ్ల అనావృష్టితోనే కాలం గడిచింది. జలాశయాల ద్వారా చుక్క నీటిని కూడా ప్రభుత్వం అందించలేకపోయింది. గడిచిన ఐదేళ్లల్లో కాంట్రాక్టర్లు, బడా నేతలు ఎల్ఎస్‌పి డ్యామ్ మొదలుకుని బద్వేల్ పెద్ద చెరువు వరకు, బి.కోడూరు మండలంలోని అన్ని ప్రధాన చెరువులను వారి స్వార్థం కోసం ఆక్రమించుకున్నారు. మట్టిని అక్రమంగా తవ్వి కోట్లు సంపాదించారు. దీంతో చెరువుల భౌగోళిక స్వరూపమే మారింది. ప్రస్తుతం చెరువులు కేవలం ఇంకుడు గుంతలుగా తయారైంది. అధికంగా గుంతలు తవ్వడం వల్ల వచ్చిన నీరు డెడ్ స్టోరేజ్‌కు చేరి తూములకు అందడం లేదు. ఇలా చెరువులన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు అరికట్టడంలో పూర్తిగావిఫలమయ్యారని చెప్పవచ్చు. సగిలేరు పరివాహ ప్రాంతంలో ఉన్న ఇసుకను పూర్తిగా అక్రమంగా తరలించడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి సాగునీటి కన్నా తాగునీరు దొరకడమే కష్టంగా తయారైంది దీనికి నిదర్శనం తాగునీటి బోర్లు పూర్తిగా ఎండిపోయి గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. ప్రస్తుతం 2024 -25 ఆర్థిక సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో చుక్క నీరు లేక సాగు ఎలా చేయాలో అని రైతులు తలలు పట్టుకుం టున్నారు. ప్రభుత్వ అధికారులను సాయం అడిగితే ఎలక్షన్ కోడ్‌ను బూచిగా చూపిస్తూ కనీసం ఎరువులు కానీ, సబ్సిడీ విత్తనాలు కానీ సాగుకు నీటి సరఫరాకు దారి చూపడం లేదు. దీంతో ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో రైతులున్నారు. రెండేళ్లలో ఎల్ఎస్‌పి డ్యామ్ నుంచి బద్వేల్ పెద్ద చెరువు వరకు ఉన్న సుమారు 14 చెరువులకు వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అంతో ఇంతో సరఫరా అయ్యేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కాంట్రాక్టర్ల స్వార్థ ప్రయోజనాల కోసం ఉన్న కాలువను పెద్దదిగా చేసేందుకు మట్టిని తొలగించివేసి అస్తవ్యస్తంగా తయారు చేశారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్న సమయంలో మండలంలో రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు, సేంద్రియ వ్యవసాయ పరికరాలు ఇంతవరకు అందలేదు. ఎన్నికల కోడ్ సాకుగాచూపి ఎవరు ఎటు పోతే తమకేం అనే విధంగా వ్యవహరిస్తున్నారు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కరువు పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు తమకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

ముద్దాయిలతో డిఎస్‌పి యశ్వంత్, సిఐ ఈశ్వరయ్య

హత్య కేసులో నిందితులు అరెస్టు

- వివాహేతర సంబంధంతోనే హత్య
- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ
- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి యశ్వంత్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఈనెల 2న మృతిచెందిన రాంబాబు హత్య కేసులో నిందితులను అరెస్టు చేశామని డిఎస్‌పి యశ్వంత్ పేర్కొన్నారు. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన గోగుల మాధవికి ముద్దనూరు పట్టణానికి చెందిన గాజుల భరత్‌బాబు అనే వ్యక్తితో రెండేళ్లుగా వివాహేతర సంబంధం ఉండేదని, వీరి వ్యవహారం తెలిసిన భర్త రాంబాబు భార్యను మందలించేవారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో మాధవి తనతల్లి లక్ష్మీదేవితో కలిసి ప్రమాద బీమా పాలసీని రాంబాబు పేరుతో చేయించారని పేర్కొన్నారు. అతన్ని చంపి ప్రమాదంలా చిత్రీకరించి వచ్చిన బీమా నగదును అందరూ సమానంగా పంచుకునేలా ప్రణాళిక రచించారని డిఎస్‌పి తెలిపారు. ఆ క్రమంలో ఈనెల 2న రాత్రి సమయంలో రాంబాబు గొంతుకు టవల్‌తో బిగించి చంపి మృతదేహాన్ని నిడుజివ్వి గ్రామ సమీపంలో రోడ్ సైడ్ పడవేశారన్నారు. ప్రమాదంలా చిత్రీకరించాలనే ఉద్దేశంతో తల మీద రాడుతో కొట్టి, మోటార్ సైకిల్ డూమ్ లైట్‌ను పగలగొట్టారని వివరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారని, ఘటనా స్థలంలో ప్రమాదం జరిగిన ఆడవాళ్లు కనిపించకపోవడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని పేర్కొన్నారు. దర్యాప్తులో గాజుల భరత్ బాబు, గోగుల మాధవి,త ిమ్మిశెట్టి లక్ష్మీదేవి, యాకాశి కిరణ్ కుమార్, పసుపల మునయ్య, బెల్లంకొండ చిన్న రాజా కలిసి రాంబాబును చంపి రూ. 20 లక్షల బీమా నగదును పంచుకునేలా ప్రణాళికలు రచించుకున్నట్లు తేలిందని డిఎస్‌పి వివరించారు. హత్య కేసును త్వరగా ఛేదించినందుకు సిఐ ఈశ్వరయ్యను అభినందించారు.

భారీగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-ములకలచెరువు

భారీగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని నిందితుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ములకలచెరువు మండలం, చౌడసముద్రం పంచాయతీ, గుత్తావారిపల్లికి చెందిన బుక్కె కృష్ణ నాయక్ రెండు ప్లాస్టిక్ సంచులలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. 180ఎంఎల్ 184, 90 ఎంఎల్ పాకెట్లు 96 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా మద్యం అమ్మితే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

వైభవంగా బలిజపల్లె గంగమ్మ జాతర

గంగమ్మ దర్శనానికి పోటెత్తిన ప్రజలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన రెండవ అతిపెద్ద బలిజిపల్లె గంగమ్మ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జాము నుంచే వేలాది మంది భక్తులు బలిజిపల్లెకు చేరుకొని అమ్మవారి దర్శనం చేసుకుని పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాజంపేట పట్టణంలో అడుగడుగునా అమ్మ వారి భక్తులు మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణంలోనూ ఎండ నుంచి ఉపశమనం పొందే దుకు మజ్జిగ, మంచినీరు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాజంపేట డిఎస్పి వివిఎంకె చైతన్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ మద్దయ్య ఆచారి నలుగురు ఎస్ఐలు, 120 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పెరుగుతున్న రద్దీని నియంత్రిస్తూ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించారు. మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా చిన్నపిల్లలు, వృద్ధులు సైతం అమ్మవారి దర్శనానికి ఎగబడ్డారు. సామాన్య ప్రజలతో పాటు రాజకీయ ప్రముఖులు వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బిజెపి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భత్యాల చెంగల రాయుడు, పోతుగుంట రమేష్ నాయుడు, నాగోతు రమేష్ నాయుడు తదితరులు జాతరలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

అరటి రైతులకు పెనుగాలుల భయం

సాగుచేసిన అరటిపంట

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

వేసవి ప్రారంభం కావడంతో రైతులకు గుండెల్లో దడ పుడుతుంది. ప్రతి ఏటా వేసవిలో పెనుగాలులు రావడం సహజం. ఏప్రిల్ నుంచి మే మొదటి వారం లోపు వడగాలులు వీయడం సహజ సిద్ధం. ప్రస్తుతము వేసవి రానే వచ్చింది ప్రస్తుతం ఉన్న ఉగ్రతలను చూస్తే వడగాలులు(పెనుగాలులు) ఎక్కడ విరుచుకుపడతాయోనని అరటి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత రెండేళ్ల మినహాయిస్తే గడచిన కాలాలలో ప్రక ృతి వైపరీత్యాలకు అరటి రైతులు దెబ్బతిన్నారు. గతంలో సంభవించిన భయంకర పెనుగాలులకు అరటి తోటలు నేలమట్టమయ్యాయి. దెబ్బతిన్న పంటలను రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు చుట్టపు చూపుగా రావడం, పలకరించడం షరా మామూలే. కానీ పూర్తిస్థాయిలో మాత్రం పరిహారం అందదని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు ఇంత సాగుకు పెట్టుబడి వినియోగించి దిగుబడి దశలో పెనుగాలుల దాటికి నేలకొరకడం సాగు రైతులకు తీరని నష్టాలు వస్తాయి. ప్రస్తుతము పులివెందుల ప్రాంతంలో అరటి సాగు విస్తీర్ణం? గురించి అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట మండలం మినహా మిగిలిన అన్ని మండలాలలో అరటి సాగవుతోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కృషా? జలాలు అందుబాటులో ఉన్న కారణంగా అరటి సాగు పై రైతులు మొగ్గు చూపుతున్నారు ఆ మేరకు కాల మండలంలో 4841 హెక్టార్లు, పులివెందుల 19 66 హెక్టార్లు సింహాద్రిపురం 474 హెక్టార్లు, తొండూరు 132 హెక్టార్లు, అలాగే వేంపల్లి 1761 హెక్టార్లు,, వేముల మండలంలో 21 17 హెక్టార్లలో అలాంటి సాగవుతోంది. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో దిగుబడి పరిస్థితిలో ఉంది. సాగు కోసం అరటి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఈ స్థితిలో పకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎలా అని సాగు రైతులు సమాలోచనలు జరుపుతున్నారు. అయితే దిగుబడి సులువుగా చేతికిందాలని రైతులు కోరుకుంటున్నారు. అలాగే పెనుగాలుల తప్పిపోవాలని రైతులు దేవుళ్లను వేడుకుంటున్నారు ఆ దిశగా పకృతి సహకరించాలని ఆశిద్దాం.

కారును తనిఖీ చేస్తున్న అధికారులు

సుధాకర్ యాదవ్ కారు తనిఖీ

ప్రజాశక్తి - దువ్వూరు

మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కారును గురువారం మండలంలోని ఇడకుమడక చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. తన కారులో ఎలాంటి ఎన్నికల సామగ్రిలేవని, మీరు స్వచ్ఛందంగా తనిఖీ చేసు కోవచ్చని అధి కారులకు సూచించారు.

అగ్నిప్రమాదంలో రూ.2 లక్షలు నష్టం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని మారెళ్లమడక గ్రామం పంట పొలాల వద్ద కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో రూ.2లక్షల మేర ఆస్తి నష్టం వచ్చిందని రైతులు బొజ్జ నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రఘునాథ రెడ్డి, మాడి రామసుబ్బారెడ్డి తెలిపారు. తమతో పాటు మరికొందరి మోటర్లు. ఎలక్ట్రిషన్ వైర్లు కాలిపోయాయని వాపోయారు. ఇలాంటివి పురావతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కాలిపోయిన స్టార్టర్, మోటార్ వైర్లు

చేతి పంపులకు మరమ్మతులు

ప్రజాశక్తి - చాపాడు

వేసవి ప్రారంభం కావడంతో తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో దెబ్బతిన్న చేతిపంపులకు మరమ్మతులు చేపడుతున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తరచూ సమావేశాల్లో అధికారులకు సూచించారు. ఆ మేరకు స్పందించిన ఎంపిడిఓ మహబూబ్ బీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అన్ని గ్రామాల్లో తాగునీటకి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మోటర్ల రిపేర్లు చేతిపంపుల రిపేర్లు చేపడుతున్నారు. అవసరమైన బోర్లలో అదనపు పైపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అవసరమైన చర్యలను అధికారులు చేపడుతున్నారు. మండల వ్యాప్తంగా 300 వరకు చేతిపంపులు ఉన్నాయి. వీటిలో చాలావరకు పనిచేస్తున్నాయి. పనిచేయని వాటిని గుర్తించి రిపేర్లు చేపడుతున్నారు. చియ్యపాడు, చాపాడు, సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి అధికంగా ఉంది. ఆయా గ్రామాల్లో అధికారులు పలు చర్యలు చేపట్టారు. సిద్ధారెడ్డిపల్లెలో దెబ్బతిన్న చేతిపంపులను సర్పంచ్ హాజరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మరమ్మతులు చేపడుతున్నారు. చియ్యపాడులో నూతన బోర్ వేసి నీటి వృథా నీటిని అరికట్టే చర్యలు చేపడుతున్నారు.

సిద్ధారెడ్డిపల్లెలో చేతి పంపును రిపేరు చేస్తున్న సిబ్బంది

అరాచక పాలనకు అంతం పలకాలి : టిడిపి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ, రాజరిక పరిపాలనకు అంతం పలకాలని కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కోవెలకుంట రోడ్డులోని శ్రీరంగనాథ స్వామి కన్వెన్షన్ హాల్‌లో పెద్దముడియం మండలంలోని టిడివి, బిజెపి, జనసేన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో 20ఏళ్లు వెనుకకు తీసుకెళ్లిందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల కోసం జిల్లా కేంద్రంలో వారానికి ఐదు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర స్థాయిలో పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు పనిచేసినప్పుడు పెద్దముడియం మండలంలోని ప్రతి గ్రామాన్ని, చుట్టుపక్కల పెద్ద పట్టణాలతో కలుపుతూ రోడ్లు వేయించానని తెలిపారు. సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి తనను ఎమ్మెల్యేగా, భూపేష్‌రెడ్డిని ఎంపీగా గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. అభివృద్ధి చేస్తామని నమ్మకం ఉంటేనే తమకు ఓటు వేయాలని కోరారు. అంతకుముందు జనసేన జమ్మలమడుగు కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున ప్రసంగించారు. పెద్దముడియం మండల కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ఎన్‌డిఎ కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డి గురువారం తిప్పలూరు వద్దనున్న కేఆర్ కల్యాణమండపంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. స్టీల్ ప్లాంట్ మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఎక్కడ పూర్తి చేశారో చెప్పాలంటూ ప్రశ్నించారు. సమావేశంలో మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో భూపేష్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి

ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ

- మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని ఆస్తి పన్ను, ఖాళీజాగా పన్నులను ఏప్రిల్ నెలాఖరులోపు ఏకమొత్తంగా చెల్లించేవారికి పన్నుపై 5 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి, ఖాళీ స్థల పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పన్ను చెల్లింపులు పురపాలక సంఘంలో ప్రత్యేక కౌంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. పట్టణంలోని వార్డు, సచివాలయంలోని కౌంటర్లలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించి ఆన్‌లైన్ రశీదు పొందగలరని సూచించారు. పన్నులను ఆన్‌లైన్‌లో కూడా చెల్లించొచ్చన్నారు. పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైయస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సికె వెంకటనాథరెడ్డి కోరారు. ఈ ఏడాది మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల డ్యూటీ వచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఫారం నెంబర్-12ను పూర్తిచేసి ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్సు జతచేసి ఓటు ఉన్న సంబంధిత తహశీల్దార్ కార్యాలయం లేదా నియోజకవర్గంలోని తహశీల్దార్ కార్యాలయంలోగాని ఈ నెల 14లోపు అందజేస్తే వారు ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసేందుకు అవకాశం ఇస్తారన్నారు. ఎన్నికల డ్యూటీ వచ్చిన ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయుడు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్‌టిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు సికె వెంకటనాథ్‌రెడ్డి కోరారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కుల వ్యవస్థ నిర్మూలన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని డివైఎఫ్ఐ కడప కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. గురువారం పూలే జయంతిని సందర్భంగా స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, నాయకులు రమేష్ పాల్గొన్నారు. సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు అన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఇఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కె. బాల ఓబయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య, జిల్లా నాయకులు సుబ్బగాల్ల నరసింహులు, బొంతల ఓబులేసు, మారెన్న, యేసయ్య, రాజశేఖర్, సుబ్బయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **కడప నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో..** జిల్లా బిసి విభాగ అధ్యక్షులు బంగారు నాగయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కడప నగర మేయర్ సురేష్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు యానదయ్య, నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జులు మల్లికార్జున, రామ లక్షణరెడ్డి, శ్రీ రంజన్‌రెడ్డి, బిసి నాయకులు నారాయణమ్మ, ఈశ్వరయ్య యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు మరియలు, కెద్రి వెంకట రమణ , మధు ,రమేష్ రెడ్డి , నవనిశ్వర రెడ్డి పాల్గొన్నారు. **జిల్లా బిసి మహాసభ కార్యాలయంలో..** జిల్లా కన్వీనర్ పి.వి.రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ హ్యూమన్ రైట్స్ వేదిక అధ్యక్షులు జె.వి. రమణ హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాల వసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయలసీమ కన్వీనర్ భాస్కర్, జిల్లా కన్వీనర్ కదిరి ప్రసాద్, నగర కన్వీనర్ ఎరుకలయ్య, శంకర్, మాదిగ మహానాడు జిల్లా అధ్యక్షులు గున్న జయరాం, బందెల ఓబయ్య, బాలరాజు పాల్గొన్నారు. **టిడిపి కార్యాలయంలో..** నగరంలోని టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టిడిపి కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, 2వ డివిజన్ సీనియర్ నాయకులు కొంగనీ శ్రీనివాస్ యాదవ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు జ్యోతిరావు సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్ అన్నారు. నగరంలోని పిడిఎస్‌యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిడియస్ యు పట్టణ నాయకులు నందు, ఆసిఫ్, వెంకటేష్ పాల్గొన్నారు. **బద్వేలులో..** పట్టణంలోని సిద్ధవటం రోడ్డులోని పూలే సర్కిల్ వద్ద పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రగొళ్ల గోపాలస్వామి, పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ డి. మార్కారెడ్డి, వైవియు పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు, రాష్ట్ర బి.సి. నాయకులు, బంగారు శీనయ్య, బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, మాజీ మునిసిపల చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె .వి సుబ్బారావు, ఆవాజ్ కమిటీ నాయకులు అన్వర్ బాషా, జగజ్జీవన్ రావ్ ఆశయ సాధన కమిటీ కార్యదర్శి తలారి రత్నం,హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **పులివెందుల టౌన్ :** మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నూరుబాషా సంఘం చైర్మన్ ఒ రసూల్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జేఏసీ కన్వీనర్ చంద్రమౌళి, రంగనాయకులు పాల్గొన్నారు. **రాయచోటి :** అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో మనమందరం పయనిద్దామని డిఆర్ఓ సత్యనారాయణరావు పేర్కొన్నారు. రాయచోటి కలెక్టరేట్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డిఆర్ఓ సత్యనారాయణరావు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళా సాధికారత కోసం మహాత్మ జ్యోతి రావు పూలే ఎనలేని కృషి చేశార న్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప, ఆ శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని విసికె పార్టీ కార్యాలయంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యదర్శి సింగన్న, సచిన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో వెంకటేష్, సీనా, నవీన్, మనీ, రమణ, గంగులప్పా, ఓబులేష్, శివన్న ,వెంకటరమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **మదనపల్లి :** బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుక లులను ఘణంగా నిర్వహించారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలో గల టొమోటో మార్కెట్ యార్డ్ ఎదుట ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బోడెం రాజశేఖర్ యాదవ్ అధ్యక్షతన శ్రీచందు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టిడిపి ఎమ్మెల్యే ఉమ్మడిఅభ్యర్థి షాజహాన్‌బాషా, ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాలు నాయకులు వైవీ శేఖర్ నాయుడు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని ప్రభుత్వ శ్రీనివాసులు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, జడ్‌పిటిసి రత్నమ్మ, బిసి నాయకులు పాల్గొన్నారు. **రాయచోటి :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాసాపేట బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూలతో అలంకరణ చేసి, పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు రామాంజినేయులు ఘనంగా నిర్వహించారు.. **మదనపల్లి :** స్థానిక దేవతా నగర్ లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఆనందన్, గిరిజమ్మాల్‌లు స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్లో బహుజన యువ సేన నాయకులు పునీత్ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. **కలికిరి:** నాలుగు రోడ్ల కూడలిలో బిసి సెల్ మండల అధ్యక్షుడు బడుకూరు జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **పీలేరు:** బహుజనుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుబడిన మహాత్మ జ్యోతి రావుపూలే జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని విశ్రాంత రైల్వే ఇంజనీర్ పోతయ్య, రిటైర్డ్ డిఎస్‌పి రామచంద్ర, జిల్లా అధ్యక్షులు బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాజు డిమాండ్ చేశారు. నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎన్టీఆర్ నఫీస్, రవికుమార్, రామచంద్ర, చంగల్రాయుడు పాల్గొన్నారు.

శిల్పారామంలో నృత్య ప్రదర్శన

అలరించిన నృత్యాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం సాయంత్రం శిల్పారామంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ రాజా కళా నిలయం పులివెందుల వారి శిష్య బృందంచే జానపదం, వెస్ట్రన్ నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ రాజా, పరిపాలనా అధికారి సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

షర్మిల బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం వేంపల్లెలో చేపట్టే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమ నాగరాజా, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు కోరారు. ఆ మేరకు వారు గురువారం వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు బస్సు యాత్ర వేంపల్లెలో ప్రారంభమవుతుందన్నారు. స్థానిక కడప-పులివెందుల ప్రధాన రహదారి గుండా బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. వైఎస్ఆర్ సర్కిల్‌లో జరిగే బహిరంగ సభలో షర్మిల మాట్లాడతారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, రైతులు, వివేకానందరెడ్డి సానుభూతి పరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, వివేకానంద రెడ్డి కుమార్తె సునీతమ్మ, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు పాల్గొంటారని చెప్పారు. బహిరంగ సభ అనంతరం పులివెందుల రోడ్డు మీదుగా వేముల మండలంలోకి బస్సు యాత్ర ప్రవేశిస్తుందని వివరించారు. బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

రేపు ప్రొద్దుటూరుకు రాక..

ప్రొద్దుటూరు : పిసిసి అధ్యక్షురాలు, కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి షర్మిల ఎన్నికల ప్రచార నిమిత్తం శనివారం ప్రొద్దుటూరుకు రానున్నట్లు ఆ పార్టీ అధికార ప్రతినిధి నజీర్ తెలిపారు. సాయంత్రం 6గంటలకు స్థానిక వన్‌టౌన్ సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభమై గాంధీరోడ్డు, టిబి రోడ్డు, రాజీవ్‌సర్కిల్ మీదుగార్యాలీ కొనసాగుతుందన్నారు. శివాలయం సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. మాజీ మంత్రి, దివంగత నేత వివేకానందరెడ్డి కుమార్తె సునీత, మీడియా చైర్మన్ తులసిరెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నజీర్ కోరారు.

చికెన్, కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

రంజాన్ పర్వదినం సందర్భంగా మండల నాయకులు, సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని 500 ముస్లిం కుటుంబాలకు చికెన్, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ రోజున ముస్లింలకు రంజాన్ తోఫాగా చికెన్, కూరగాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పందుల రాజ్యం.. పట్టని అధికారగణం

పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరులో పందుల బెడద తీవ్రంగా ఉంది. అసలే తాగు నీటితో ప్రజలు అవస్థలు పడుతుంటే.. మరోవైపు పందుల బెడద స్థానికులను తీవ్రంగా వేధిస్తోంది. వీటి వల్ల టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భయపడుతున్నారు. మురుగు, చెత్త నిలువ వద్ద పందులు స్వైరవిహారం చేస్తూ దుర్వాసనను వెదజల్లుతున్నాయి. ప్రజలు అంటువ్యాధుల బారిన పడకముందే మున్సిపాలిటీ అధికారులు పందుల నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మైదుకూరు పట్టణంలోని సర్వాయపల్లె రోడ్డు, పెద్ద మసీదు, చిన్న సాయిబాబా టెంపుల్ రహదారిలో నిత్యం ప్రజలు, విద్యార్థుల తిరుగుతున్న ప్రదేశంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అందులో ఇళ్ల మధ్య ఆవాసాలు చేసుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పందుల బెడద నివారణకు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యజమానులకు నోటీసులు అందజేస్తాం

మైదుకూరు పట్టణంలో పందుల యజమానులకు నోటీసులు అందజేస్తాం. పందులు స్వైర విహారం లేకుండా చర్యలు తీసుకుంటాం. పట్టణంలో పందుల సంచారం లేకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటాం. పందుల యజమానులు స్పందించకపోతే వాటిని తరలించి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

- జబ్బర్ మియా, మున్సిపల్ కమిషనర్, మైదుకూరు

నమ్మించి మోసగించడంలో జగన్ దిట్ట

ప్రజాశక్తి - వేంపల్లె

ఎన్.తులసిరెడ్డి

ప్రజలను, రైతులను ఒక్క ఛాన్స్ పేరుతో నమ్మించి మోసగించడంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి దిట్ట అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయిదేళ్ల వైసిపి పాలనలో సిఎం జగన్‌రెడ్డి నైజం బయట పడిందన్నారు. ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న, దాటాక బోడి మల్లన్న అనడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు చెప్పింది ఒక్కటి.. అధికారంలోకి వచ్చాక మరొకటి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోస గించారని విమర్శించారు. మద్యనిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తానని చెప్పి మద్య నిషాను అమలు చేస్తున్నారని తెలి పారు. పేదలకు 25లక్షల ఇళ్లు నిర్మిస్తానని చెప్పి 25వేల ఇళ్లు కూడా నిర్మించి ఇవ్వలే దని అన్నారు. ఆరోగ్యశ్రీ ఆనారోగ్యశ్రీగా మారినట్లు చెప్పారు. జలయజ్ఞం కింద పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని చెప్పి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయ లేదని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. 2.30 లక్షల ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. సిఎం జగన్ చెప్పే మాటలకు ప్రజలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మళ్లీ నమ్మి మోస పోవద్దన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

పదేళ్లుగా అభివృద్ధికి నోచని ప్రొద్దుటూరు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలో పదేళ్లుగా ప్రొద్దుటూరులో అభివృద్ధి చేసింది ఏమీ లేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. స్థానిక దానం ఇటుకల బట్టి ఏరియాలో గురువారం వైసిపి నుంచి టిడిపిలోకి పలువురు చేరారు. ఏనుగుల ప్రేమ్ కుమార్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిదేళ్లుగా బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ప్రాంతంలో ఇటుక కార్మికులు ఎక్కువగా ఉన్నారని, గత టిడిపి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.1,500 ఉంటే ఈ ప్రభుత్వంలో రూ.5,000కు చేరిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో దొరికే ఇసుకను ఎమ్మెల్యే వారి అనుచరులు ఖాళీ చేశారన్నారు. అనంతరం టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పన్నుల భారాలతో పేదవాడి నడ్డి విరిచారన్నారు.



మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి

ఎంపీ అవినాష్‌రెడ్డి వైసిపి కార్యకర్తలను పట్టించుకోవడంలేదన్నారు. ఇక సామాన్య ప్రజల సమస్యలు ఏమి తీరుస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు మునీర్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - చక్రాయపేట

పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలం మారెళ్లమడక గ్రామానికి చెందిన 20 కుటుంబాలు పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రారెడ్డి సమక్షంలో మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. రఘునాథరెడ్డి, కుళాయిరెడ్డి, సామిల్, మత్తయ్య, జయకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆంజనేయరెడ్డి, దొరబాబు, సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డితోపాటు 20 కుటుంబాలు చేరినట్లు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, మళ్లీ పేదలకు అన్న క్యాంటీన్‌తోపాటు ప్రభుత్వ పథకాలు కులమతాలకతీతంగా అందజేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో నాయకులు

ఖాజీపేట : రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టాలని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. ఎమ్మెల్యేగా తనను, కడప పార్లమెంట్ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. మండల పరిధిలోని రావులపల్లి పంచా యతీ నాగ నాదేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గంగవరం ఆది నారాయణరెడ్డి, ఆయన అనుచర వర్గం పెద్ద ఎత్తున గురు వారం టిడిపిలో చేరారు. వీరికి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ జనసేన బాధ్యులు మల్లోత్రా, టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, జానకిరామ్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగశివారెడ్డి, తుట్టే రాము యాదవ్, శ్రీనివాసులు యాదవ్, త్రిపురవరం హరినాథరెడ్డి, గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, పిచ్చి నాయుడు, పాపన మల్లికార్జునరెడ్డి పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన అన్నదమ్ములు మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు-కడప ప్రధాన రహదారిలోని ముద్దనూరు విద్యుత్ ఉప కేంద్రం వద్ద బుధవారం రాత్రి బైకు కారును ఢీ కొన్న ప్రమాద ఘటనలో చికిత్స పొందుతూ అన్నదమ్ములు నంద్యాల శశిధర్‌రెడ్డి (30), నంద్యాల జగదీశ్వర్‌రెడ్డి (28) మృతి చెందారు. సిఐ దస్తగిరి తెలిపిన వివరాల ప్రకారం.. సింహాద్రిపురానికి చెందిన మృతులు అన్నదమ్ములు. అన్న శశిధర్‌రెడ్డి వ్యవసాయం చేస్తున్నాడు. తమ్ముడు జగదీశ్వర్‌రెడ్డి బిఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నాడు. ఇద్దరూ కలిసి బైకులో గ్రామం నుండి కమలాపురంలో జరుగుతున్న జాతరకు వెళుతుండగా, ముద్దనూరులోని విద్యుత్ ఉప కేంద్రం వద్ద ఎదురుగా వస్తున్న కారును బైకు ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇద్దరికి కాళ్లు, చేతులు విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు సిఐ వివరించారు. కారు ముద్దనూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందినదన్నారు. మృతుల తండ్రి శివ మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

శోకసంద్రంలో సింహాద్రిపురం

- ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు మృతితో తీవ్ర విషాదం

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు రోడ్డు ప్రమాదంలో బుధవారం తీవ్రంగా గాయపడి, అదే రోజు రాత్రి మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఉగాది మడసటి రోజు నిర్వహించిన విందులో పాల్గొనడానికి వెళ్లిన నంద్యాల జగదీశ్వర్‌రెడ్డి, నంద్యాల శశిధర్‌రెడ్డి ముద్దనూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగా గాయపడిన విషయం విదితమే. మృతుల తండ్రి శివమోహన్ రెడ్డి కొన్నేళ్లుగా సింహాద్రిపురంలో మోటర్ మెకానిక్ పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. ఇద్దరు కుమారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు శోకసముద్రంలో మునిగిపోయారు.

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధి లోని చిలమకూరు ఐసిఎల్ కర్మాగారంలో పని చేస్తున్న రామాంజనేయులు అనే కార్మికుడు ప్రమాద వశాత్తు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముద్దనూరు మండలం పెనికలపాడుకు చెందిన రామాంజనేయులు కర్మాగారంలో డ్రిల్లింగ్ పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పైనుండి కింద పడి మృతి చెంది నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మృతుడు రామాంజనేయులు

పది మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

బస్టాండ్ ఆవరణంలో అక్రమంగా పది మద్యం బాటిళ్లు కలిగివున్న పందెలపల్లి గ్రామం వడ్డేపల్లి కి చెందిన పశువుల శ్రీరాములును అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో అనేక గ్రామాల్లో అక్రమంగా మద్యం కలిగివున్న వ్యక్తులను అరెస్టు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమంగా మద్యం కలిగి విక్రయాలు జరిపేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెండు ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

ప్రజాశక్తి-చెన్నూరు

మండల పరిధిలోని కనపర్తి గ్రామ సమీపంలో పెన్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, ఒక జెసిబిని పట్టుకుని, చెన్నూరు పోలీస్ స్టేషన్ తరలించినట్టు సిఐ పార్థసారథి తెలిపారు. పక్క సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులతో కలిసి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు, జెసిబి చెన్నూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్న వేదపండితులు

పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామాలయంలో గురువారం బ్రహ్మోత్సవాలకు అంకుర్పాణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, శాత్తుమొర తదితర సేవలను నిర్వహించారు. సాయంత్రంలో ఆలయంలో కలశస్థాపన, హెూమాది కార్యక్రమాలు నిర్వహించి, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఆలాగే సాయంత్రం రామభక్తులు శ్రీరామ దీక్షవ్రతమాలను ధరించారు. అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు భక్తులకు మాలధారణ చేశారు. వీరు 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలు, స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవం తదితర కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటస్వామి, అర్చకులు క్రిష్ణప్రసాద్ భట్టర్, క్రిష్ణరాజు భట్టర్, ఆలయ అధికారి కృష్ణమూర్తి, నాగరాజ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

25న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-పీలేరు

ఉచిత ఖత్నా కార్యక్రమాన్ని ముస్లిం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అతికా షఫీ తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ప్రతి ఏడులాగే ఈ సంవత్సరం కూడా ఈనెల 25న పీలేరు పట్టణంలోని అక్సా మసీదులోను, 29న కలికిరి మండలం గడి గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో ఉచిత ఖత్నా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యల్లటూరును కలిసిన 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గురువారం మన్నూరులోని యల్లటూరు భవన్ నందు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజును శ్రీనివాసరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎన్‌డిఎ కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం, బిజెపి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల విజయానికి చేయాల్సిన భవిష్యత్తు కార్యాచరణ పట్ల ఇరువురు నేతలు చర్చించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, సుండుపల్లె మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ నాయుడు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కడిమెల్ల శ్రీనివాసరాజు, ఆకుల చలపతి, సి.వెంకట సుబ్బరాజు, మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ అవ్వారి మహేంద్ర, హరినాథ్ రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రాజును సన్మానిస్తున్న శ్రీనివాసరాజు

భానుడి భగభగ..మీటరు గిరగిరా..

40 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు - నిర్మానుష్యంగా ప్రధాన కూడళ్లు

ప్రజాశక్తి - కడపఅర్బన్

నడినెత్తిన సూరీడు..తాండవం చేసేదుకు సిద్ధమయ్యాడు. పెరుగుత్నే ఎండలు పల్లె..పట్టణ వాసులను ఉక్కిరిబిక్కిరి చేయడం మొదలైంది. భానుడు తన ప్రభావాన్ని రోజురోజుకు పెంచుతున్నాడు. జిల్లాలో అప్పుడే 40 డిగ్రీల మార్కును చేరడం గమనార్హం. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గతంలో ఏప్రిల్ చివరి వారం నుంచి వేసవి తీవ్రత పెరిగేది. ఈ సారి మొదటి వారం నుంచే ఈ స్థాయిలో ఎండలు ఉండటంపై ఆశ్చర్యపోతున్నారు. జిల్లాలో వారం రోజులుగా వేసవి తీవ్రత పెరుగుతోంది. మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ఎసిలు, కూలర్లు వాడకం పెరగడంతో విద్యుత్ బిల్లులు తడిసిమోపెడవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిర్మానుష్యంగా రహదారులు

వారం పదిరోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో జనం అల్లాడిపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే కడప జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. అత్యవసరం ఉంటేనే తప్ప ఎవరూ బయటకు వెళ్లని పరిస్థితి నెలకొంది. తప్పని పరిస్థితుల్లో బయటకు వచ్చిన ఉదయం 11 గంటలకే ఇళ్లకు చేరేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ సమయంలో ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు జనం నానాపాట్లు పడుతున్నారు. రక్షణగా గొడుగులు, టోపీలు, కళ్లద్దాలు, హెల్మెట్లను ధరించడంతో పాటు చల్లదనం కోసం నిమ్మ, చెరుకు రసాలు, ఇళ్లు, దుకాణాల్లో ఉంటున్నప్పటికీ ఎండ తీవ్రత కారణంగా కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు

తడిసిమోపెడవున్న ఖర్చులు

ద్విచక్రవాహనాలను వేడి నుంచి రక్షించుకోవడానికి దారపు పట్టలు, చలువ పరదాలు కొనుగోలు చేసి అమర్చుతున్నారు. ఒక్కో పట్ట ధర రూ.100 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు. ట్రంక్ రోడ్డు, ఏడురోడ్లు, రైల్వేస్టేషన్ రోడ్డులో వీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఇవి అంత ధర కాకున్నా ఎండ తీవ్రతను బట్టి వాహనదారులు తప్పక వాడుతారని మోతెక్కిస్తున్నారు. ఇది వరకు ఒక్కో టోపీ రూ.60 నుంచి రూ.వంద పలికేది. ఇప్పుడు గరిష్ట ధర రూ.200కి చేరింది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో దాహం తీర్చుకోవడానికి ఎన్నిలీటర్లు నీరు తాగినా ప్రయోజనం కానరారు. శీతల పానీయాల్లో ఐస్ విపరీ తంగా వేసుకుని తాగుతున్నారు. ఇది ప్రమాదకరమని తెలి సినా మితిని పాటించరు. ఎండల తీవ్రత కారణంగానే టోపీలు ఎక్కువగా అమ్ముడుతోతున్నాయని వ్యాపారాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రూ.80 వేలు విలువైన వ్యాపారం నమోదవుతోందని ఓ వ్యాపారి వివరించారు. కూలింగ్ గ్లాసెస్ బాగా విక్రయిస్తున్నారు. వీటి వ్యాపారం రోజుకి రూ.లక్ష వరకు ఉంటోంది. ఎండతీవ్రత కారణం గానే వాటి ధరలూ పెరిగాయని వివరించారు. వ్యాపా రులు. జిల్లాలో వేసవిలోనే వచ్చే మధురఫాలాలు తాటి ముంజలు. వీటిని తింటే శరీర ఉష్ణోగ్రత సమతుల్యత సాధ్యమవుతుంది. తాటిమంజులు లేతగా ఉన్నవి తినాలని వైద్యులు చూచిస్తున్నారు. ఆవి చిన్న పిల్లలకూ ఎంతో ఆరోగ్యదాయకమని వివరిస్తున్నారు. నగరంలోని వన్‌టౌన్, ఆకులవీధి వద్ద చిరువ్యాపారులు వీటిని విక్రయిస్తున్నారు.

నిర్మానుష్యంగా మారిన ఐటిఐ సమీపంలోని ఫ్లైఓవర్ వంతెన

చీనీ రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

రోజురోజుకు పెరుగుతున్న ధరలు..

టన్ను ధర రూ.30 వేల నుంచి రూ.40 వేలు

ఆనందంలో రైతులు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

చీనీ ధరలు రోజురోజుకు పెరుగుతున్నంతో రైతుల్లో ఆనంద నెలకొంది. నియోజకవర్గంలో సింహాద్రిపురం, లింగాల, తొండూరు మండలాలలో అధికంగా చీనీ పంటను పండిస్తారు. చీనీకాయల మార్కెట్ యార్డులో రోజురోజుకు చీనీ ధరలు పెరుగుతూ ఉన్నాయి. రెండు నెలల క్రితం నుంచి చీనీ కాయల ధరలు రైతుకు గిట్టుబాటు కూడా లేకుండా ఉన్నాయి. 10 రోజుల నుంచి చీనీ కాయల ధరలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. 10 రోజుల కిందట టన్ను చీనీ కాయలు రూ.20 వేలుగా ఉండేది. చీనీ ధరలు ప్రస్తుతం పులివెందుల మార్కెట్లో టన్ను రూ.35 వేల నుంచి 40 వేల మధ్య నడుస్తూ ఉన్నాయి. రైతన్నలు ఒకింత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతూ కనీసం టన్ను రూ.50 వేల పైచిలుకు ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. చాలా మంది రైతులు చీనీకాయలు రేటు తక్కువగా ఉండటం వల్ల నష్టపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. అసలు వేసవికాలం వచ్చిందని నీటి ఎద్దడితో చీని చెట్ల సాగుకు ఖర్చు ఎక్కువగా ఉంటుందని అటువంటి తరుణంలో ధరలు తక్కువగా ఉంటే సాగు కష్టమవుతుందంటున్నారు. చీనీ ధరలు మరింతగా పెరిగితే ఖర్చులు పోను రైతులకు కూడా గిట్టుబాటు అవుతుందని అంటున్నారు. ఏది ఏమైనా పులివెందుల మార్కెట్ యార్డులో చీని కాయల ధరలు పెరుగుతూ ఉండడం చాలా ఆనందంగా ఉందని రైతులు అంటున్నారు.

అమ్మకానికి ఉంచిన చీనీ కాయలు

రంగరాయ చెరువులో పడి విద్యార్థిని మృతి

మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి ములకలచెరువు

పెద్దతిప్పసముద్రం మండలంలోని రంగరాయ చెరువులో పడి ఉప్పరోల్లపల్లికి చెందిన విద్యార్థిని లియో(13) మృతి చెందగా, ఆ బాలిక మేనత్త ప్రమీళ(30) పరిస్థితి విషమించింది. గురువారం వెలుగు చూసిన విషాదకర ఘటనపై కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలావున్నాయి...పెద్దతిప్పసముద్రం మండలంలోని ఉప్పరోల్లపల్లికి చెందిన ప్రమీల ఊరికి సమీపంలోని రంగ రాయచెరువుకు దుస్తులు ఉతకడానికి మేనకోడల్ని వెంటతీసుకు వెళ్ళింది. వారిద్దరూ దుస్తులు ఉతుకున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలోపడగా లియో మృతి చెందింది. ప్రమీలను స్థానికులు వెలికి తీయగా ఆమె పరిస్థితి విషమించడంతో బి.కొత్తకోటకు తరలించారు. అక్కడి నుంచి ఆమెను మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి మరింత విషమించడంతో తిరుపతి రుయాకు తరలించారు. ఈ విషయమై పిటిఎం ఎస్ఐ రవీంద్రబాబును వివరణ కోరగా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఒకరు మృతి చెందడం, మరొకరి పరిస్థితి విషమించడంతో పిటిఎంలో విషాదం నెలకొంది.